అవిశ్వాసంపై.. విశ్వాసం నెగ్గేనా..?

- నేడే మేయర్‌పై అవిశ్వాస పరీక్ష
- భారీ బందోబస్తు మధ్య బలనిరూపణ
- జవహర్‌నగర్‌లో ఉత్కంఠ రేపుతున్న మేయర్ ఎన్నిక

జవహర్‌నగర్, ఫిబ్రవరి 18: అవిశ్వాసంపై...విశ్వాసం నెగ్గేనా అంటూ జవహర్‌నగర్ ప్రజలు ఉత్కంఠగా ఎదురు చూస్తున్నారు. గత కొంత కాలంగా మేయర్‌పై అవిశ్వాసం పెట్టాలని క్యాంపు రాజకీయాలు రసవత్తరంగా సాగుతున్నారు. రెండు క్యాంపుల్లోని కార్పొరేటర్లు పర్యటనల్లో మునిగితేలుతూ... సోమవారం అవిశ్వాస సమరానికి రానున్నారు. జవహర్‌నగర్ కార్పొరేషన్‌లో మొత్తం 28మంది కార్పొరేటర్లు ఉండగా... మేయర్ వ్యతిరేక వర్గంలో 19మంది, కావ్యకు అనుకూలంగా 7మంది ఉండగా, తటస్థంగా కాంగ్రెస్ కార్పొరేటర్, 16వ డివిజన్ కార్పొరేటర్ మరణించారు. మేయర్‌ను దించడానికి మ్యాజిక్ ఫిగర్ 18మంది అవసరం కాగా 19మంది ఉన్నారు. మేయర్ వర్గం విజయం తమదే నంటూ, మరో వర్గం విజయం మాదే అంటూ ఒకరినొకరు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

మాజీ ఎమ్మెల్యే చుట్టే క్యాంపు రాజకీయం...

మేయర్ వ్యతిరేక వర్గం కార్పొరేటర్లు మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి కనుసన్నుల్లోనే క్యాంపు రాజకీయం చేస్తున్నారని గుసగుసలు వినిపిస్తున్నాయి. ఎలాగైనా పట్టు సాధించాలని లేకుంటే కాంగ్రెస్‌లో గుర్తింపు లభించదని పట్టువిడవని విక్రమార్కుడిలా అన్ని తానై సుధీర్‌రెడ్డి నడిపిస్తున్నాడు. అధికార పార్టీ పెద్దల హస్తంతోనే మేయర్ కావ్యను దించాలని పన్నాగం పన్నినట్టు తెలుస్తుంది. అవిశ్వాసం నెగ్గిన వెంటనే 19మంది కార్పొరేటర్లు కాంగ్రెస్ పార్టీలోకి వస్తారని మాజీ ఎమ్మెల్యే విశ్వాసం. మేయర్ కావ్య కాంగ్రెస్ పార్టీలోకి వస్తానంటే వద్దంటూ ఆపిండని సోషల్ మీడియాలో శికార్లు చక్కర్లు కొట్టింది.

మేమే నెగ్గుతామంటూ మేయర్ వర్గం ధీమా..

అవిశ్వాస పరీక్షలో మేమే నెగ్గుతామంటూ మేయర్ వర్గం కార్పొరేటర్లు ధీమా వ్యక్తం చేస్తున్నారు. వ్యతిరేక శిబిరంలోని కొంత మంది కార్పొరేటర్లు మాతో టచ్‌లో ఉన్నారని..ఎలాగైనా మాకే ఓటు వేస్తారని ధీమాతో ఉన్నారు.

డీల్ కుదరలేదనే ఓ బడా నాయకుడు మేయర్ కావ్యపై అవిశ్వాసానికి తెరలేపారని మండిపడుతున్నారు. న్యాయం మా వైపే ఉందని విశ్వాసం చూపుతున్నారు.

జవహర్‌నగర్ కార్పొరేషన్ కార్యాలయం

నేడే తేలనున్న అవిశ్వాసం..

అవిశ్వాస పరీక్ష సోమవారం ఉదయం 11గంటలకు జరుగునున్నది. భారీ బందోబస్తు నడుమ నరాలు తెగే ఉత్కంఠకు నేటితో తెరపడనుంది. కొత్త మేయర్ ఎవరనేది జవహర్‌నగర్ ప్రజలు ఎదురు చూస్తున్నారు. అవిశ్వాసంతో కార్పొరేషన్‌లో అభివృద్ధి కుంటపడిందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

ఎమ్మెల్యేను కలిసిన డిప్యూటీ కమిషనర్

ఉప్పల్, ఫిబ్రవరి 18 : ఉప్పల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన జి.ఆంజనేయులు ఆదివారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పనిచేస్తూ, ప్రజల మన్నలు పొందేవిధంగా పనులు చేపట్టాలన్నారు. అధికారులకు తమ వంతు సహకారం ఉంటుందన్నారు.

ఆర్థిక సాయం

కీసర, ఫిబ్రవరి 18: కీసరకు చెందిన కుమార్, భాగ్య ఇటీవల మృతి చెందారు. వారి కుటుంబ సభ్యులను మాజీ ఎంపీటీసీ బెలిదే రమేశ్‌గుప్త ఆదివారం పరామర్శించారు. అనంతరం వారికి రూ.5వేల ఆర్థిక సాయాన్ని అందించారు.

నేడు మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం

కీసర, ఫిబ్రవరి 18: కీసరగుట్ట శ్రీ భవానీరామలింగేశ్వరస్వామికి సోమవారం గర్భాలయంలో మహాన్యాస పూర్వక రుద్రాభిషేకాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ తటాకం నాగలింగంశర్మ తెలిపారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

బోడుప్పల్, ఫిబ్రవరి18: బోడుప్పల్ నగరపాలక సంస్థ పరిధిలోని వెంకటాద్రి కాలనీ నూతన కార్యవర్గం ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నికైంది. అధ్యక్షులుగా సంపత్, ఉపాధ్యక్షులుగా సురేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా విజయ్‌కుమార్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి రాజేశ్వర్, కోశాధికారిగా ప్రసాద్, కార్యవర్గ సభ్యులుగా దత్తాత్రేయ, రాజేందర్‌రెడ్డి, శ్రవణ్‌కుమార్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు.

సమస్యలను పరిష్కరించాలి: కమిషనర్

15వ వార్డు సమస్యలు తెలుసుకుంటున్న కమిషనర్ నాగిరెడ్డి

మేడ్చల్, ఫిబ్రవరి 18 : పట్టణంలో నెలకొన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని కమిషనర్ నాగిరెడ్డి సిబ్బందిని ఆదేశించారు. మేడ్చల్ పట్టణంలోని 15వ వార్డులో ఆదివారం ఆయన పర్యటించారు. ఓపెన్ జిమ్, కిష్టాపూర్ రోడ్డులో డ్రైనేజీ వ్యవస్థ, వార్డులో ఉన్న రోడ్ల పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డులో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అన్ని వార్డులో పారిశుధ్యం సరిగా ఉండాలని, డ్రైనేజీ వ్యవస్థ స్తంభించకుండా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ శంకర్, కౌన్సిలర్ జంగా హరికృష్ణ యాదవ్, సిబ్బంది పాల్గొన్నారు.

హనుమాన్‌నగర్ కాలనీ కార్యవర్గం ఎన్నిక

నూతన కార్యవర్గ సభ్యులు

మేడ్చల్ కలెక్టరేట్, ఫిబ్రవరి 18: నాగారం మున్సిపాలిటీ పరిధిలోని న్యూ హనుమాన్ నగర్ కాలనీ సంఘం నూతన కార్యవర్గాన్ని చైర్మన్ చంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా శ్యాంసుందర్ రావు, ప్రధాన కార్యదర్శిగా బాల్‌రెడ్డి, కోశాధికారి శ్రవణ్‌కుమార్, గౌరవ అధ్యక్షురాలిగా సరస్వతీ, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కందుల శ్రీనివాస్, సలహాదారుగా చంద్రశేఖర శర్మ, గణేశ్‌లను ఎన్నుకున్నారు.

ఘనంగా శివపార్వతుల కల్యాణం


కల్యాణోత్సవంలో పాల్గొన్న నిర్వాహకులు, భక్తులు

మేడ్చల్, ఫిబ్రవరి 18: మేడ్చల్ పట్టణ పరిధిలోని అత్వెల్లిలోని పార్వతీ సమేత రాజరాజేశ్వరీ ఆలయంలో ఆదివారం శివపార్వతుల కల్యాణం వైభవోపేతంగా నిర్వహించారు. ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆయన ఆవరణలో స్వామి వారి కల్యాణం వేద పండితుల ఆధ్వర్యంలో శాస్త్రోయుక్తంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. కల్యాణోత్సవంలో హంపీవిరూపాక్ష జగద్గురు శంకరాచార్యులు శ్రీ విద్యారణ్య భారతి స్వామి, ధర్మకర్తలు, కౌన్సిలర్ సరితామల్లేశ్‌గౌడ్, డీసీసీ అధ్యక్షుడు హరివర్ధన్ రెడ్డి, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

రాజగోపురం నిర్మాణానికి శంకుస్థాపన

మేడ్చల్ కలెక్టరేట్, ఫిబ్రవరి 18: నాగారం మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ రమా సత్యనారాయణ స్వామి మండపం తూర్పు భాగంగా దేవస్థాన రాజగోపురం నిర్మాణానికి సాయిదత్త పీఠాధిపతి శ్రీ రామనంద ప్రభుజీ ఆదివారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో చైర్మన్ చంద్రారెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ శ్రీనివాస్, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

శ్రీరాముడి జీవితం ప్రపంచానికే ఆదర్శం

త్రిదండి అహోబిళ రామానుజ జీయర్ స్వామి

మాట్లాడుతున్న త్రిదండి అహోబిళ రామాను జీయర్ స్వామి

మేడ్చల్, ఫిబ్రవరి 18 : ప్రపంచానికే శ్రీరాముడి జీవితం ఆదర్శమని, ఎన్నో కష్ట, నష్టాలను ఎదురైనా ధర్మాన్ని విడనాడని మహనీయుడని త్రిదండి అహోబిళ రామాను జీయర్ స్వామి అన్నారు. రామజన్మ భూమి తీర్థ క్షేత్ర ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహించిన అయోధ్య రాముడి అక్షింతల పంపిణీ విజయవంతంగా పూర్తి చేసిన సందర్భంగా మేడ్చల్ ఖండ హిందూ సమ్మేళన కార్యక్రమాన్ని మేడ్చల్‌లోని న్యూ లిటిల్ లిల్లీ హైస్కూల్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీతాదేవి పుట్టిన శోభాకృత్ సంవత్సరంలో అయోధ్యలో బాల రాముడి ప్రతిష్ఠ జరిగిందన్నారు. అయోధ్యలో రామ జన్మభూమి అని ఎన్నో ఆధారాలు ఉన్నాయని, ఆ ఆధారాల ఆధారంగానే ఎన్నో ఏండ్ల తర్వాత శ్రీరాముడి భూమి శ్రీరాముడికి దక్కిందన్నారు. దేశ సంస్కృతి, సంప్రదాయాలు ఎంతో ఉన్నమైనవి అన్నారు. ప్రతి వ్యక్తి జీవితంలో ఆధ్యాత్మిక ఉండాలని దేశ సంస్కృతి బోధిస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ శ్రీరాముని జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని, సన్మార్గంలో నడవాలని సూచించారు. లోక కల్యాణాన్ని కాంక్షించే ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొనాలన్నారు. సామాజిక సమరసతతెలంగాణ ప్రాంత కన్వీనర్ అప్పల ప్రసాద్ మాట్లాడుతూ దేశ పౌరుడు సనాతన హిందూ ధర్మాన్ని ఆచరించాలన్నారు. హిందుత్వ విధానంలో ఉన్న గొప్పతనాన్ని తెలుసుకున్న చాలా మంది విదేశీయులు ఆచరిస్తూ గొప్ప సంతృప్తిని పొందుతున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో రామజన్మ భూమి క్షేత్ర ట్రస్టు నాయకులు పాతూరి సుధాకర్ రెడ్డి, కిషన్‌రావు, ఘట్‌కేసర్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, న్యూలిటిల్ లిల్లీ హైస్కూల్ కరస్పాండెంట్ బర్మా మంజుల ప్రకాశ్, యాజమాన్య కమిటీ సభ్యుడు సాయి దీప్, మోహన్‌రెడ్డి, కొండం ఆంజనేయులు, శేఖర్ గౌడ్, మల్లికార్జున్, మురళీధర్ గుప్తా, రఘురాం పటేల్, శ్రీనివాస్ గుప్తా, ధాత్రిక లక్ష్మణ్, మధుకర్ యాదవ్, శ్రీశైలం యాదవ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థినులు శ్రీజ, షణ్ముఖ ప్రియ ప్రదర్శించిన కూచిపూడి నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది.

కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలు

పరిశుభ్రత అందరి బాధ్యత

ఎల్ఐజీ కాలనీలో సమావేశంలో మాట్లాడుతున్న కౌన్సిలర్ రాజశేఖర్

ఘట్‌కేసర్,ఫిబ్రవరి18: పరిశుభ్రత అందరి బాధ్యత అని పోచారం మున్సిపాలిటీ 3వ వార్డు కౌన్సిలర్ చింతల రాజశేఖర్ అన్నారు.ఆదివారం ఎల్ఐజీ కాలనీలో పరిశుభ్రతపై స్థానికులకు శానిటరీ అధికారులతో కలిసి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పాల్గొని మాట్లాడుతూ ప్లాస్టిక్ కవర్లను ఉపయోగించకుండా,నార సంచుతను వాడాలని కోరారు. కార్యక్రమంలో శానిటరి అధికారి రాణి, కాలనీ వాసులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కులగణతోనే బీసీలకు న్యాయం

సమావేశంలో అభివాదం చేస్తున్న బీసీ నాయకులు

నేరేడ్‌మెట్, ఫిబ్రవరి 18: కులగణలో బీసీలకు న్యాయం జరగాలని ఐక్యవేదిక కన్వీనర్ కామల్ల ఐలన్న అన్నారు. ఆదివారం వినాయక్‌నగర్‌లో బీసీల ఐక్యవేదిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కన్వీనర్ కామల్ల ఐలన్న మాట్లాడుతూ రాష్ట్రం ప్రభుత్వం కులగణ చేయాలని నిర్ణయించడం హర్షణీయమని అన్నారు. కులగణ వల్ల బీసీలలో ఆత్మవిశ్వాసం పెరిగిందని అన్నారు. బీసీలందరు ఐక్యంగా ఉండి బీసీ రిజర్వేషన్‌లు శాస్త్రీయబద్ధంగా జరగడానికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కో కన్వీనర్ కృష్ణమూర్తి, నర్సింహగౌడ్, చంద్రశేఖర్‌రావు, శ్రీనివాస్, రామ్‌మోహన్, రాజు, నాగరాజు, రమేశ్ గౌడ్, ప్రభాకర్ గౌడ్, నవీన్, నాగేశ్, మహేశ్ గౌడ్, సంతోష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

శివమాలధారులకు అన్నసమారాధన

దుండిగల్, ఫిబ్రవరి 18: గాజులరామారం సర్కిల్,సూరారం డివిజన్ పరిధి, శివాలయనగర్, శివాహిల్స్‌లోని ఉమామహేశ్వర ఆలయాన్ని ఆదివారం శివమాలధారులు పెద్దసంఖ్యలో సందర్శించారు. ఉమా మహేశ్వరుడికి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు, భజనలు చేశారు. అనంతరం శివ స్వాములకు ఆలయధర్మకర్త ముద్దాపురం మదన్‌గౌడ్ అన్నసమారాధన నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సురేశ్‌రెడ్డి, బీజేపీ నాయకులు మల్లేశ్, సుభాశ్, శివాజీ, శ్రీరాంతో పాటు ఆలయ పూజారులు పరుశురాంశర్మ, రవి పంతులు పాల్గొన్నారు.

సీసీఆర్‌టీలో 'ఎర్త్ ఫెస్ట్-2024'

ఫెస్ట్‌లో ఏర్పాటు చేసిన స్టాల్‌లో భూమి ప్రాముఖ్యతను సందర్శకులకు వివరిస్తున్న విద్యార్థులు

కొండాపూర్, ఫిబ్రవరి 18 : పెరిగిపోతున్న కాలుష్యాన్ని నివారిస్తూ, భూమిని కాపాడుకునేందుకు నైమిసమ్, జే కృష్ణమూర్తి సెంటర్ ఆధ్వర్యంలో ఆదివారం కొండాపూర్‌లోని సెంటర్ ఫర్ కల్చరల్ రీసోర్సెస్ అండ్ ట్రైనింగ్ (సీసీఆర్‌టీ)లో ఎర్త్ ఫెస్ట్ -2024ను ఏర్పాటు చేశారు. ఆరోగ్యవంతమైన భూమితోనే ప్రాణకోటి మనుగడ ప్రశాంతంగా కొనసాగుతుందని, కాలుష్యంతో ఎదురయ్యే కష్టాలు, మానవ, జీవకోటి మనుగడకు ఎదురయ్యే సమస్యలతో యూత్, చిన్నారుల్లో అవగాహన కల్పించేలా ఫెస్ట్ కొనసాగింది. వివిధ పాఠశాలల చిన్నారులు, పలు ఎన్‌జీఓ సంస్థలు పర్యావరణ సంరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పర్యావరణహిత ఉత్పత్తులతో స్టాల్స్‌ని ఏర్పాటు చేశారు. చిన్నతనం నుంచే ప్రకృతిని కాపాడుకునే విధానాలను అలవాటు చేయాలని, అప్పుడే భవిష్యత్తు తరాలకు ఆరోగ్యవంతమైన భూమి, వాతావరణాన్ని అందించగలమని ఎన్‌జీఓల నిర్వాహకులు పేర్కొన్నారు. అనంతరం కళాకారులు ప్రదర్శించిన సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

తలసీమియా వ్యాధిగ్రస్తుల కోసం రక్తదానం

రక్తదానం చేసిన వారిని అభినందిస్తున్న ఏసీపీ శ్రీనివాస్‌రావు

కేపీహెచ్‌బీ కాలనీ, ఫిబ్రవరి 18 : తలసీమియా వ్యాధిగ్రస్తుల కోసం రక్తదానం చేయడం అభినందనీయమని కూకట్‌పల్లి ఏసీపీ శ్రీనివాస్‌రావు అన్నారు. ఆదివారం బాలాజీనగర్ డివిజన్ రెయిన్‌బో విస్తాస్ రాక్ గార్డెన్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు బండి మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ఏసీపీ శ్రీనివాస్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో తలసీమియా వ్యాధితో బాధపడుతున్న వారికోసం రక్తదాన శిబిరాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఉచితంగా రక్తాన్ని అందించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో అధ్యక్షుడు బండి మధుసూదన్ రెడ్డి, కార్యదర్శులు శివప్రకాశ్, శ్రీనివాస్, రామ్‌కిరణ్, ప్రమోద్‌రెడ్డి, ప్రసాద్, వంశీ, శ్రీపాల్, గాంధీ, తదితరులు పాల్గొన్నారు.

సెంట్రల్ యూనివర్సిటీలో క్లబ్ రన్ -2024

ది హైదరాబాద్ రన్నర్స్ వార్షిక వేడుకల్లో భాగంగా ఆదివారం గచ్చిబౌలిలోని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో క్లబ్ రన్-2024ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వర్సిటీ ఎగ్జామినేషన్ కంట్రోలర్ పీ తుకారాం, ఐజీపీ రమేశ్‌రెడ్డి, మాదాపూర్ డీసీపీ డాక్టర్ జీ. వినీత్ ముఖ్య అతిథులుగా హాజరై జెండా ఊపి రన్‌ను ప్రారంభించారు. ఈ రన్‌లో క్వాలిఫై అయిన రన్నర్లు ఎన్ఎండీసీ హైదరాబాద్ మారథాన్‌కు అర్హత సాధిస్తారని నిర్వాహకులు తెలిపారు. ఈ పరుగులో 10 కిలోమీటర్లు, హాఫ్ మారథాన్ (21.1 కిలోమీటర్ల) పరుగులను నిర్వహించారు. 2000 మందికి పైగా ఔత్సాహికులు రన్‌లో పాల్గొని పరుగులు తీశారు.

– కొండాపూర్, ఫిబ్రవరి 18

ఉచిత వైద్యసేవలు అభినందనీయం: ఎమ్మెల్యే

ఉప్పల్: చిలుకానగర్‌లో మందులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, బీఆర్ఎస్ నాయకుడు డా.భద్రారెడ్డి

ఉప్పల్, ఫిబ్రవరి 18: ప్రజలకు ఉచితంగా వైద్యసేవలు అందించడం అభినందనీయమని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. చిలుకానగర్‌లో మల్లారెడ్డి సేవా ట్రస్టు ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మల్లారెడ్డి హెల్త్ సిటీ చైర్మన్, బీఆర్ఎస్‌పార్టీ యువ నాయకుడు డా.సీహెచ్.భద్రారెడ్డి హాజరైనారు. ఈ సందర్భంగా వైద్యశిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ పేద,మధ్యతరగతి ప్రజలకు వైద్యసేవలు అందించడానికి మల్లారెడ్డి ట్రస్టు తగిన తోడ్పాటు అందిస్తుందని మల్లారెడ్డి హెల్త్ సిటీ చైర్మన్ డా.సీహెచ్.మల్లారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ గీతాప్రవీణ్ ముదిరాజ్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ప్రవీణ్ ముదిరాజ్, చిలుకానగర్ డివిజన్ అధ్యక్షుడు నర్సింగ్‌రావు, నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బోడుప్పల్‌లో...

బోడుప్పల్: ఐఐసీటీ కమ్యూనిటీ హాల్లో నీలిమా దవాఖాన వైద్యులు సహకారంతో ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్యశిబిరాన్ని కార్పొరేటర్ పద్మారెడ్డి ప్రారంభించారు. వైద్యులు పరీక్షలు చేసి రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

చెరువులను పరిరక్షించాలి

ముళ్లకత్వ చెరువు నాలా పరిసరాలను పరిశీలిస్తున్న కాంగ్రెస్ నేత బండి రమేశ్, తదితరులు

కేపీహెచ్‌బీ కాలనీ, ఫిబ్రవరి 18 : కూకట్‌పల్లి నియోజకవర్గంలో చెరువులు అన్యాక్రాంతం కాకుండా పరిరక్షించాలని కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేశ్ కోరారు. ఆదివారం బాలాజీనగర్ డివిజన్‌లోని ముళ్లకత్వ చెరువును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముళ్లకత్వ చెరువు బఫర్, ఎఫ్ డీఎల్, నాలా పరిసర ప్రాంతాల్లో మట్టిని నింపి ఆ స్థలాలను కబ్జా చేసేందుకు కొందరు వ్యక్తులు యత్నిస్తున్నారని దీనిపై సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకుని చెరువు స్థలాలను కాపాడాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు గొట్టిముక్కల వెంకటేశ్వర్ రావు, సంతోష్, గోపాల్‌రెడ్డి, చున్నూబాయ్, నయీమ్, మహ్మద్, సచిన్, మోసిన్, నరేశ్, పుష్పారెడ్డి, కల్పన, రేష్మా తదితరులున్నారు.

శిల్పారామంలో ఆకట్టుకున్న నృత్యప్రదర్శనలు

ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థులు

ఉప్పల్, ఫిబ్రవరి 18: శిల్పారామంలో నృత్యప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఉప్పల్ శిల్పారామంలో చిన్నారుల సంగీత విభావరి ఆకట్టుకుంది. బీజీబీ లెర్నింగ్ సెంటర్ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రదర్శనలు అబ్బురపరిచాయి. సంగీతం, పియానో, కీ బోర్డు, గిటార్, వీణ, తదితర సంగీత కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా కూచిపూడి, భరతనాట్యం ప్రదర్శనలు చేపట్టారు. వీటితోపాటు భగవద్గీత శ్లోకాలు నిర్వహించారు. శిక్షణ పొందుతున్న కళాకారులను ప్రోత్సహించాలని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో పలువురు కళాకారులు, సందర్శకులు పాల్గొన్నారు.

విద్యార్థుల రాజకీయ పార్టీలో చేరిన వివిధ పార్టీల నాయకులు

వీఆర్‌పీని బలోపేతం చేయాలి

మల్లాపూర్, ఫిబ్రవరి 18: విద్యార్థుల రాజకీయ పార్టీని బలోపేతం చేయాలని విద్యార్థుల రాజకీయ పార్టీ(వీఆర్‌పీ) గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు నర్రా సుఖేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన ఆధ్వర్యంలో మీర్‌పేట్ హెచ్‌బీకాలనీ డివిజన్ కృష్ణానగర్ కాలనీలో వివిధ పార్టీల నుంచి పెద్ద ఎత్తున విద్యార్థుల రాజకీయలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు సునీల్, సుఖేందర్‌రెడ్డిలు పార్టీ కండువాలు కప్పి వారిని ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో కృష్ణానగర్ కాలనీ ప్రధాన కార్యదర్శి మల్లారెడ్డి, ప్రభ, జయమ్మ, భరత్, జునీత్, మురళి, వంశీ, బాలయ్య, కృష్ణారెడ్డి, పద్మశ్రీ, సాయి, ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు సాత్విక్‌రెడ్డి, కమల్, నవీన్, అనిల్, మహేందర్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF HON'BLE 1st ADDL DISTRICT JUDGE - cum – METROPOLITAN SESSION JUDGE: MEDCHAL-MALKAJGIRI DISTRICT AT: MALKAJGIRI
G.W.O.P. No.14 OF 2024

BETWEEN :
1. Smt. Dimple Kasturi W/o Late Prashanth Yeleshwarapu, aged about: 39 years, Occ: Private Employee.
2. Master. Aarav Yeleswarapu S/o Late Prashanth Yeleshwarapu, aged about: 06 years, Rept. By his Natural Mother and Guardian, R/o Flat No. 308, Saket Kosala Complex, Saket Colony, Block No.1, Kapra, Medchal-Malkajgiri District- 500062
.....PETITIONERS
AND
1. Sri. Y. Chalapathi Rao S/o Late. Y.V Shastri Age about: 73 yrs, Occ: Retired Employee, R/o Flat no. 322, Phase One Saketh Housing Colony, Hyderabad.
2. All Concerned
....RESPONDENTS

Please take notice that the above GWOP has been filed by the Petitioners to declare the Petitioner No.1 to act as Guardian upon the minor Petitioner No.2 i.e., **MASTER. AARAV YELESWARAPU** under Guardian and Wards Act and the above matter posted on **05-03-2024,** for calling objections if any person or Persons having any objections / claims may appear either in person or through an Advocate in the said date before the Hon'ble 1ST Addl. District Judge-cum- Family Judge, at Malkajgiri at 10-30 a.m. on the above said date, as otherwise the matter will be decided accordingly.

// Under the orders of the Hon'ble Court //
Sd/- M.MOHAN BUJJI, M. SATISH KUMAR
O/o. SHOP NO. G-11, ADITYA ARCADE, OPP. GHANSHYAM SUPERMARKET, WELLINGTON ROAD, PICKET, SEC-BAD.
9440753426